www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | సోమవారం 14, సెప్టెంబర్, 2026



2 లో..

## విజయానికి మార్గం చూపే విఘ్నేశ్వరుడు

- గణపతి పూజకు అత్యంత ప్రాధాన్యత
- భక్తుల కోరికలను తీర్చే గణనాథుడు
- తొలి పూజలందుకునే వినాయకుడు
- గ్రామాల్లో నెలకొన్న వినాయక వేడుకల సందడి
- వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు
- నేడు కొలువుదీరనున్న గణనాథులు

**భద్రాద్రి న్యూస్, కొత్తగూడెం:** ఏ శుభకార్యాన్ని మొదలుపెట్టిన ముందుగా విగ్నేశ్వరుడి పూజను నిర్వహిస్తారు. తలపెట్టిన శుభకార్యానికి ఎలాంటి అడ్డంకులు కలగకూడదనే ఉద్దేశంతో విఘ్నేశ్వరుడు పూజను నిర్వహించటం సాంప్రదాయం. విఘ్నాలను తొలగించి విజయానికి మార్గం చూపే గణనాథుడిగా పేర్కొంటారు. పార్వతీ పరమేశ్వరుల ప్రథమ పుత్రుడు వినాయకుడు. భాద్ర పద మాసంలో వచ్చే శుద్ధ చవితి రోజున వినాయకుడి పుట్టినరోజును వినాయక చవితి పర్వదినంగా జరుపుకుంటారు. కేవలం విఘ్నాలను తొలగించడం కోసమే కాకుండా ప్రజల్లో అజ్ఞానము, అహంకారాన్ని తొలగించేందుకు కూడా విగ్నేశ్వర పూజలను నిర్వహిస్తారు. అంతేకాకుండా ఏకాగ్రత ధైర్యాన్ని ప్రసాదించమని కూడా ప్రార్థిస్తారు. ఓంకార స్వరూపుడు విఘ్నేశ్వరుడు. పార్వతి మాత చేతులమీదుగా పసుపు ముద్దతో అవతరించి గృహాల్లో పసుపు గణపతిగా తొలి పూజలను అందుకుంటున్నాడు గణనాథుడు. వినాయక చవితి రోజు గృహాల్లో వినాయక పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. వినాయక ప్రతిమ, పత్రి, పసుపు, కుంకుమ, అగరువత్తులు, హారతి కర్పూరం, గంధం, సాంబ్రాణి, అక్షింతలు, ఆవు నెయ్యి, నూనె, పంచామృతాలు, పోక చెక్కలు, పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు, కలశం, నైవేద్య పదార్థాలు, సుగంధ ద్రవ్యాలతో వినాయక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. 21 రకాల ఆకులతో పూజ చేస్తారు. వినాయక అష్టోత్తరాన్ని...

## మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన



6లో

**కోదాడ, సెప్టెంబర్ 13(భద్రాద్రి న్యూస్):** నెల 19న కోదాడలోని సీసీ రెడ్డి విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా ఉన్నతాధికారులు ఆదివారం పరిశీలించారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జాబ్‌మేళా నిర్వహించే ప్రాంగణం, వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలు, భోజన వసతి ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై..

## విచారణా..? కంటితుడుపు చర్యా..?



4లో

**బాధితుల వాంగ్మూలాలు తీసుకోకుండానే విచారణ పూర్తి చేస్తారా?**

**పై హోదాలో ఉన్న అధికారిపై కింది స్థాయి అధికారి విచారణ ఎలా..?**

**పాల్వంచ, సెప్టెంబర్13 (భద్రాద్రి న్యూస్):** మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ ఆదేశాలతో విద్యుత్ శాఖలో చేపట్టిన తాజా విచారణ ఇప్పుడు పలు ప్రశ్నలకు కేంద్రబిందువుగా మారింది. వరంగల్ నుంచి వచ్చిన ఎస్ఈ స్థాయి అధికారి కొత్తగూడెం డీఈ కార్యాలయంలో కొందరు ఉద్యోగుల నుంచి వాంగ్మూలాలు సేకరించినట్లు సమాచారం. అయితే గతంలో ఫిర్యాదులు చేసిన, సంబంధిత వ్యవహారంలో బాధితులుగా ఉన్న ఉద్యోగులందరినీ విచారణకు పిలిచారా? లేదా కొందరితోనే విచారణను..

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
Bhadradrinews Telugu Daily తెలుగు దినపత్రిక
సోమవారం 14, సెప్టెంబర్, 2026

# విజయానికి మార్గం చూపే విఘ్నేశ్వరుడు

**మొదటి పేజీ తరువాయి**

చదువుతారు. ఉండ్రాళ్ళు, కుడుములు, వడపప్పు, మామిడాకుల తోరణాలు నైవేద్యంగా సమర్పిస్తారు. అదాంగ పూజను నిర్వహిస్తారు. ఏకవింశతి పత్ర పూజ, ఏక వింశతి దూర్వాయుగ్మా పూజ నిర్వహిస్తారు. ఆకులతో పాటు అక్షింతలు గరికతో కూడా పూజలు చేపడుతారు. వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవడానికి కథలు ఉన్నాయి. ఒకరోజు దేవతలు, మునులు పరమేశ్వరుడిని ప్రార్థిస్తూ తమకు ఏ పని చేసినా విఘ్నాలు కలగకుండా ఒకరిని అధిపతిగా నియమించమని కోరారు. గజాననుడు మరుగుజ్జు కావడం అయ్యాధిపత్యం తనక ఇవ్వమని కుమారస్వామి తన తండ్రి పరమేశ్వరుని వేడుకుంటాడు. సమస్య పరిష్కారానికి శివుడు ఇరువురు కుమారులను చూచి మీలో ఎవరు ముల్లోకములలోని పుణ్య నదులలో స్నానం చేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఆధిపత్యం ఇస్తానని చెప్తాడు. దీంతో కుమారస్వామి తన నెమలి వాహనం ఎక్కి వాయువేగంగా వెళ్తాడు. అంత గజాననుడు భిన్నుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి అయ్యా నా అసమర్ధత తమకు తెలిసి కూడా ఈ పరీక్ష తగునా అని వేడుకుంటాడు. తనకు ఉపాయం చెప్పి రక్షించమని ప్రార్థిస్తాడు వినాయకుడు. ఒకసారి నారాయణ మంత్రం పట్టించమని నారాయణ మంత్రాన్ని పరమేశ్వరుడు విగ్నేశ్వరుడికి ఉపదేశిస్తాడు. ఈ క్రమంలో వినాయకుడు సంతోషించి అత్యంత భక్తితో నారాయణ మంత్రం జపించు తల్లిదండ్రులకు మూడుసార్లు ప్రదక్షిణములు చేసి కైలాసంలో ఉండిపోతాడు. నారాయణ మంత్ర ప్రభావంతో అంతకు పూర్వము గంగానదికి స్థానానికి వెళ్లిన కుమారస్వామికి తన అన్న గజాననుడు నదిలో స్నానమాడి తనకు ఎదురుగా వస్తున్నట్లు కనిపిస్తాడు. మూడు కోట్ల 50 లక్షల నదులలో కూడా అలాగే చూచి ఆ చర్యపరచు కైలాసానికి వెళ్లి తండ్రి సమీపంలో ఉన్న గజాననుడు ని చూసి నమస్కరించి తన బలమును కుమారస్వామి నిందించుకుంటాడు. అన్నగారి మహిమ తెలియక ఆ విధంగా అన్నానని కుమారస్వామి తనను క్షమించమని తండ్రి పరమేశ్వరుడిని వేడుకుంటాడు. ఆధిపత్యము అన్నగారికే ఇవ్వమని ప్రార్థిస్తాడు. ఈ క్రమంలో పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థి నాడు గజాననుడు విఘ్నాధిపత్యము స్వీకరించడంతో విఘ్నేశ్వరుడిగా కీర్తింపబడ్డాడు. విగ్నేశ్వరుడిది ఎలుక వాహనము. నాటినుండి విగ్నేశ్వరుడు పూజను ఎంతో నిష్టతో నియమాలతో నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజు వినాయకుడి కథను చదివి వినిపిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వినాయక మండపాలు నవరాత్రుల నిర్వహణకు సిద్ధం చేశారు. వినాయక విగ్రహాలు గ్రామాలకు, పట్టణాలకు చేరాయి. నేటినుండి గ్రామాల్లో వినాయక ఉత్సవాల సందడి ప్రారంభం కానుంది. ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకొని ముందుగా పోలీసు శాఖ అనుమతి తీసుకొని వారు సూచించిన నియమ నిబంధనల ప్రకారం మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. మండపాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ సూచించింది. విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రోజు నిమజ్జన కార్యక్రమాలు చేస్తారు ముందుగా పోలీస్ శాఖ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఉత్సవాలకు పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. డీజే లు పెట్టవద్దని సూచించారు. బాణాసంచాకు అనుమతి లేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. రహదారుల మధ్యలో వినాయక మండపాలను ఏర్పాటు చేయవద్దని ట్రాఫిక్కు అంతరాయం కలిగించవద్దని ఆదేశించారు. వినాయక మండపాల వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండాలి. నాణ్యమైన విద్యుత్తు వైర్లు ఉపయోగించాలి. బెట్టింగులు చేయవద్దు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలి. వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయవద్దు. పోలీస్ శాఖ జారీచేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అందుకు నిర్వహణ కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. నేడు గ్రామాల్లో గణనాథులు కొలువుదీరనున్నారు. గామాల్లో, పట్టణాల్లో వినాయక ఉత్సవాల వేడుకల సందడి ప్రారంభమైంది.

వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవడానికి కథలు ఉన్నాయి. ఒకరోజు దేవతలు, మునులు పరమేశ్వరుడిని ప్రార్థిస్తూ తమకు ఏ పని చేసినా విఘ్నాలు కలగకుండా ఒకరిని అధిపతిగా నియమించమని కోరారు. గజాననుడు మరుగుజ్జు కావడం అయ్యాధిపత్యం తనక ఇవ్వమని కుమారస్వామి తన తండ్రి పరమేశ్వరుని వేడుకుంటాడు. సమస్య పరిష్కారానికి శివుడు ఇరువురు కుమారులను చూచి మీలో ఎవరు ముల్లోకములలోని పుణ్య నదులలో స్నానం చేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఆధిపత్యం ఇస్తానని చెప్తాడు. దీంతో కుమారస్వామి తన నెమలి వాహనం ఎక్కి వాయువేగంగా వెళ్తాడు. అంత గజాననుడు భిన్నుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి అయ్యా నా అసమర్ధత తమకు తెలిసి కూడా ఈ పరీక్ష తగునా అని వేడుకుంటాడు. తనకు ఉపాయం చెప్పి రక్షించమని ప్రార్థిస్తాడు వినాయకుడు. ఒకసారి నారాయణ మంత్రం పట్టించమని నారాయణ మంత్రాన్ని పరమేశ్వరుడు విగ్నేశ్వరుడికి ఉపదేశిస్తాడు. ఈ క్రమంలో వినాయకుడు సంతోషించి అత్యంత భక్తితో నారాయణ మంత్రం జపించు తల్లిదండ్రులకు మూడుసార్లు ప్రదక్షిణములు చేసి కైలాసంలో ఉండిపోతాడు. నారాయణ మంత్ర ప్రభావంతో అంతకు పూర్వము గంగానదికి స్థానానికి వెళ్లిన కుమారస్వామికి తన అన్న గజాననుడు నదిలో స్నానమాడి తనకు ఎదురుగా వస్తున్నట్లు కనిపిస్తాడు. మూడు కోట్ల 50 లక్షల నదులలో కూడా అలాగే చూచి ఆ చర్యపరచు కైలాసానికి వెళ్లి తండ్రి సమీపంలో ఉన్న గజాననుడు ని చూసి నమస్కరించి తన బలమును కుమారస్వామి నిందించుకుంటాడు. అన్నగారి మహిమ తెలియక ఆ విధంగా అన్నానని కుమారస్వామి తనను క్షమించమని తండ్రి పరమేశ్వరుడిని వేడుకుంటాడు. ఆధిపత్యము అన్నగారికే ఇవ్వమని ప్రార్థిస్తాడు. ఈ క్రమంలో పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థి నాడు గజాననుడు విఘ్నాధిపత్యము స్వీకరించడంతో విఘ్నేశ్వరుడిగా కీర్తింపబడ్డాడు. విగ్నేశ్వరుడిది ఎలుక వాహనము. నాటినుండి విగ్నేశ్వరుడు పూజను ఎంతో నిష్టతో నియమాలతో నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజు వినాయకుడి కథను చదివి వినిపిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వినాయక మండపాలు నవరాత్రుల నిర్వహణకు సిద్ధం చేశారు. వినాయక విగ్రహాలు గ్రామాలకు, పట్టణాలకు చేరాయి. నేటినుండి గ్రామాల్లో వినాయక ఉత్సవాల సందడి ప్రారంభం కానుంది. ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకొని ముందుగా పోలీసు శాఖ అనుమతి తీసుకొని వారు సూచించిన నియమ నిబంధనల ప్రకారం మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. మండపాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ సూచించింది. విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రోజు నిమజ్జన కార్యక్రమాలు చేస్తారు ముందుగా పోలీస్ శాఖ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఉత్సవాలకు పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. డీజే లు పెట్టవద్దని సూచించారు. బాణాసంచాకు అనుమతి లేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. రహదారుల మధ్యలో వినాయక మండపాలను ఏర్పాటు చేయవద్దని ట్రాఫిక్కు అంతరాయం కలిగించవద్దని ఆదేశించారు. వినాయక మండపాల వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండాలి. నాణ్యమైన విద్యుత్తు వైర్లు ఉపయోగించాలి. బెట్టింగులు చేయవద్దు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలి. వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయవద్దు. పోలీస్ శాఖ జారీచేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అందుకు నిర్వహణ కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. నేడు గ్రామాల్లో గణనాథులు కొలువుదీరనున్నారు. గామాల్లో, పట్టణాల్లో వినాయక ఉత్సవాల వేడుకల సందడి ప్రారంభమైంది.

# యూరియా పంపిణీలో పారదర్శకత ఏదీ?

**ముందస్తు సమాచారం లేకుండా అమ్మకాలు.. కొందరు రైతులకే ఫోన్‌లు?**

**సింగరేణి మండలంలో ఫెర్టిలైజర్ షాపుల తీరుపై రైతుల ఆవేదన**

**కారేపల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్ ):**

సింగరేణి మండలంలో యూరియా పంపిణీ వ్యవహారంపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. యూరియా స్టాక్ వచ్చిన విషయాన్ని రైతులందరికీ సమానంగా తెలియజేయకుండా, కొందరు ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులు తమకు పరిచయం ఉన్న రైతులకు మాత్రమే ముందస్తుగా సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల ఆరోపణల ప్రకారం.. షాపులకు యూరియా స్టాక్ చేరిన వెంటనే కొందరు రైతులకు ఫోన్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సమాచారం ఇస్తున్నారని చెబుతున్నారు. దీంతో వారికి ముందుగానే యూరియా అందుతుండగా, ఎలాంటి సమాచారం అందని సాధారణ రైతులు షాపులకు వెళ్లినప్పుడు స్టాక్ లేదని చెప్పడం, ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రావాలని సూచించడం జరుగుతోందని పలువురు రైతులు వాపోతున్నారు.



**అవసరమైన సమయంలో యూరియా అందక ఇబ్బందులు**

ప్రస్తుతం పంటలకు యూరియా అవసరమైన సమయంలో కొందరు రైతులకు మాత్రమే ముందస్తు సమాచారం అందితే మిగతా రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం సమానంగా యూరియా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని డిమాండ్**

యూరియా పంపిణీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు సింగరేణి మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయాలని రైతులు కోరుతున్నారు. షాపుల్లోని యూరియా నిల్వలు, అమ్మకాల రిజిస్టర్లు, ఆన్‌లైన్ నమోదు వివరాలు, రైతులకు జారీ చేసిన బిల్లులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వస్తుందని పేర్కొంటున్నారు. యూరియా స్టాక్ వచ్చిన వెంటనే రైతులందరికీ సమానంగా సమాచారం అందేలా, పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని రైతులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు అధికారుల తనిఖీల్లో తేలితే సంబంధిత ఫెర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆదివాసిల ఆత్మ ఘోష మహాధర్నాను జయప్రదం చేయండి. జి.స్.పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పూనెం సాయి



**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 13**

ఆదివారం నాడు వెంకటాపురం మండల ర్డబి గెస్ట్ హౌస్ ఆవరణంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జి.స్.పీ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో +ూా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి. మాట్లాడుతూ ూ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని 18 న హైదరాబాదు ఇందిరా పార్కులోజరిగే ఆదివాసిల ఆత్మఘోష మహాధర్నను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని అమలుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రక్క రాష్ట్రాలలో లంబాడీలు ఓసి బీసీలుగా చలామణి అవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎస్టీలుగా ఎలా చలామణి అవుతారని ఆయన ప్రశ్నించారు 1970 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఒక ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు చేసి ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తాటి రాజేష్ భీమయ్య లక్ష్మయ్య రమేష్ సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు భక్తితోనే.. బాధ్యతతోనే జరగాలి

**డీజేలకు నో పర్మిషన్.. రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు**
**CI ముత్యం రమేష్**







**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 13:**
వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని వెంకటాపురం CI ముత్యం రమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ× మాట్లాడుతూ.. మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతి మండప నిర్వాహకుడు తెలంగాణ పోలీస్ పోర్టల్ https://policeportal.tspolice.gov.in లో ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రజల రాకపోకలకు, వాహనాలకు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ వైరింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు.

**డీజేలకు అనుమతి లేదు..**
గణేష్ ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని CI ముత్యం రమేష్ తేల్చి చెప్పారు. నిబంధనలు అతిక్రమించి భారీ శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఐ k, తిరుపతిరావు, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మడపల్లి భాస్కర్ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్):**
చింతకాని గ్రామానికి చెందిన ఆడుప వెంకన్న--నాగమణి దంపతుల మనవడు, మనవరాలి పుట్టు వెంట్రుకలు మరియు అన్నప్రాశన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భాస్కర్ గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో నామవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె. కాసిం, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె. అబ్దుల్ మజీద్, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తలు కొమ్మిని రామారావు, బండి తిరపయ్య, పెద్దగండ్ల వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూత్రపు రాంబాబు, బండి శ్రీనివాసరావు, ఎస్.కె. దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఘనంగా 'ప్రాణా న్యాచురల్స్' ప్రారంభం






**ప్రకృతిసిద్ధమైన ఆహారోత్పత్తులతో ఆరోగ్యకర జీవనశైలి సాధ్యం : ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్):**
ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రకృతిసిద్ధమైన, నాణ్యమైన ఆహారోత్పత్తులు ఎంతో అవసరమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్డులోని రాపర్తి నగర్‌లో, హెచ్‌పీ పెట్రోల్ పంపు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్రాణా న్యాచురల్స్' స్టోర్‌ను ఆదివారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులు కోలేటి ప్రవీణ్, నవీన్లను అతిథులు అభినందించారు. ప్రజలకు నాణ్యమైన సహజసిద్ధ ఉత్పత్తులను అందించాలనే ఉద్దేశంతో 'ప్రాణా న్యాచురల్స్'ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సహజసిద్ధమైన ఆహార పదార్థాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, బత్తుల మురళి, భాషబోయిన వీరన్న, ముత్యాల వెంకటప్పారావు, బలుసు మురళీకృష్ణ, బంక మల్లయ్య, చామకూరి రాజుతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా పువ్వాడ ఫౌండేషన్



**ఒక్కరోజే 88 మందికి కృత్రిమ పాదాల పంపిణీ.. 14 ఏళ్లలో 1,140 మందికి సేవలు : పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్):**
దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఖమ్మం రోటరీ క్లబ్, పువ్వాడ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ పాదాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ పాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది సెప్టెంబర్ 14న ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి వినాయక చవితి నేపథ్యంలో ఒక రోజు ముందుగానే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత 14 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమంలో ఇప్పటివరకు 1,140 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను అమర్చినట్లు వెల్లడించారు. పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినాన్ని పురస్కరించుకుని పువ్వాడ ఫౌండేషన్ తరఫున రూ.3.52 లక్షల ఆర్థిక సహాయాన్ని రోటరీ ట్రస్ట్ ద్వారా అందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే 88 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలను అందించినట్లు పేర్కొన్నారు.



**30 ఏళ్లుగా రోటరీ లింబ్ సెంటర్ సేవలు**
ఖమ్మంలోని రోటరీ లింబ్ సెంటర్ గత 30 ఏళ్లుగా వేలాది మంది దివ్యాంగులకు సేవలందించడం అభినందనీయమని పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. దివ్యాంగుల కదలికలకు, ఆత్మవిశ్వాసానికి తోడ్పడుతూ ఈ కేంద్రం చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో 1996లో లిమమతా హాస్పిటల్ (జనతా హాస్పిటల్)లిను ప్రారంభించామని, అప్పటి నుంచి ఇప్పటివరకు లక్షలాది మంది పేదలకు ఉచిత వైద్యం అందించినట్లు గుర్తుచేశారు. కమ్యూనిస్టు నాయకుడిగా, ప్రజా పక్షాన నిలిచిన తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తమ కుటుంబానికి స్ఫూర్తి అని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే తమ కుటుంబం విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకురావడంతో పాటు వారికి కదలిక, ఆత్మవిశ్వాసం కల్పిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు, వైద్య బృందం, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షుడు హరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కాళ్ల పాపారావు, కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు, వంగల జగన్నాథం, పసుమర్తి రంగారావు, ఎన్‌వీఎన్ఎస్ఎన్ ప్రసాద్, చిటోజు రామకృష్ణ, వల్లభనేని రామారావు, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా సామల రామ్‌రెడ్డి

**కోదాడ బార్ అసోసియేషన్ అభినందనలు**
**గ్రామీణ ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎదిగిన రామ్‌రెడ్డి**
**న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్ష**

**కోదాడ, సెప్టెంబర్ 13(భద్రాద్రి న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సాముల రామ్‌రెడ్డికి కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంతం (హుజూర్ నగర్ ప్రాంతం) నుంచి వచ్చి, ప్రముఖులను ఎదుర్కొని హైదరాబాద్‌లో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రామ్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని న్యాయవాదుల సంక్షేమం, గౌరవం మరియు



హక్కుల పరిరక్షణకు మరింత కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. న్యాయవాదులతో పాటు అందరికీ ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ రామిశెట్టి రామకృష్ణ,సీనియర్ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి , మేకల వెంకట్రావు, కొండల్ రెడ్డి తదితరుల న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**కోదాడ రూరల్ ఎస్ఐ షేక్ యాకూబ్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**కోదాడ, సెప్టెంబర్ 13(భద్రాద్రి న్యూస్):**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులు, నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోదాడ రూరల్ ఎస్ఐ షేక్ యాకూబ్ సూచించారు. ఉత్సవాల నేపథ్యంలో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం ఆయన ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పోలీస్ నిబంధనలు, భద్రతా చర్యలను నిర్వాహకులకు వివరించారు. ఉత్సవాలు సజావుగా సాగేందుకు నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు తావివ్వకూడదని, పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాల నిర్వహణ ఉండాలన్నారు. మూడు శాఖల అనుమతులు తప్పనిసరి అని, గణేష్ విగ్రహాల ఏర్పాటు విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. మండపాల ఏర్పాటుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ శాఖల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా కార్యక్రమాలు నిర్వహించడం సరికాదన్నారు.

**మండపాల వద్ద నిఘా.. భద్రత పటిష్టం:**
మండపాల వద్ద ఎల్లప్పుడూ ఇద్దరు లేదా ముగ్గురు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా



రాత్రి వేళల్లో గణేష్ విగ్రహాల రక్షణకు నిర్వాహకులు ప్రత్యేకంగా పహారా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, ఏదైనా అవాంఛనీయ పరిస్థితి ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**అనుమతి ఉన్న సమయాల్లోనే మైకులు**
మైకులు, లౌడ్ స్పీకర్ల వినియోగంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్ఐ షేక్ యాకూబ్ తెలిపారు. అనుమతించిన సమయాల్లో మాత్రమే మైకులు, లౌడ్ స్పీకర్లు వినియోగించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తి, భద్రత, శాంతియుత వాతావరణమే లక్ష్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందని ఎస్ఐ యాకూబ్ తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి , (భద్రాద్రి న్యూస్):-**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సంప్రదాయాలను పాటిస్తూనే మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను నామ అభినందించారు. వినూత్నంగా కొందరు విత్తన గణపతి విగ్రహాలను ఉపయోగించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. పర్యావరణహితంగా పండుగను నిర్వహించడం ద్వారా భావితరాలకు మంచి సందేశాన్ని అందించాలని కోరారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

# అందరిపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలి

**సింగరేణి మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు**
**కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు**



**కారేపల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్ ):**
విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సింగరేణి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ.. వినాయకుడి కృపతో ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల కష్టాలు తొలగి, విజయాలు చేకూరాలని కోరారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగను భక్తి, సామాజిక బాధ్యతతో జరుపుకోవాలని ఆయన కోరారు.

# విచారణా..? కంటితుడుపు చర్యా..?

**మొదటి పేజీ తరువాయి**
ముగించనున్నారా? అనే సందేహాలు ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. గత నివేదికలపై అసంతృప్తితోనే మళ్లీ విచారణా? గతంలో జిల్లా అధికారి, విజిలెన్స్ అధికారి స్థాయిలో విచారణలు జరిగి నివేదికలు సమర్పించినప్పటికీ, ఆ నివేదికల్లో పరస్పర వైరుధ్యాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఇంధన శాఖ, విద్యుత్ శాఖ నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా నివేదికలు రూపొందించారనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా డీఈపై వచ్చిన ఫిర్యాదులపై అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఫిర్యాదులను ఎందుకు పరిష్కరించలేదు? బాధితుల వాదనలను ఎంతవరకు పరిగణనలోకి తీసుకున్నారు? అన్న అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయి.

అసలు విచారణ పరిధి ఏమిటి? గతంలో జిల్లా ఎస్ఈగా పనిచేసిన అధికారి ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్‌గా ఉన్న నేపథ్యంలో, అదే వ్యవహారంపై ప్రస్తుతం ఎస్ఈ స్థాయి అధికారి విచారణ చేపట్టడంపై ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. తనకంటే పై హోదాలో ఉన్న అధికారికి సంబంధించిన అంశాలను కింది స్థాయి అధికారి విచారించడంలో పరిపాలనా పరంగా ఎలాంటి విధానం అనుసరిస్తున్నారు? విచారణకు సంబంధించి స్పష్టమైన పరిధి, బాధ్యతలు ఏమిటి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాధితులందరి వాంగ్మూలాలు కీలకమే కాదా? ఫిర్యాదుల వెనుక ఉన్న ఉద్యోగుల వాదనలు, వారి వద్ద ఉన్న ఆధారాలు, గతంలో జరిగిన పరిణామాలను పూర్తిగా నమోదు చేయకుండా సమగ్ర విచారణ సాధ్యమేనా? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఇప్పటికే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన కొందరు ఉద్యోగులు తమ వాంగ్మూలాలను నేరుగా కమిషన్ చైర్‌పర్సన్‌కు అందించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.మొత్తంగా, తాజా విచారణ నిజాలను వెలికితీసే దిశగా సాగుతుందా? లేక గత నివేదికల మాదిరిగానే మరో నివేదికతో వ్యవహారం ముగుస్తుందా? అన్నదే ఇప్పుడు విద్యుత్ ఉద్యోగుల్లో ప్రధాన చర్చగా మారింది. ఈసారి సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను కమిషన్ ముందుంచాలని బాధిత ఉద్యోగులు కోరుతున్నారు.

# ఆటో డ్రైవర్ నుంచి సీఈఓగా ఎదిగిన పేరుపల్లి యువకుడు

**కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయికి స్వయంకృషితో ఎదిగిన ఉండేటి రామారావు**
**యువతకు ఆదర్శంగా నిలుస్తున్న విజయ ప్రస్థానం**



**కారేపల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్ ):**
కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపిస్తున్నారు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన ఉండేటి రామారావు. సాధారణ స్థాయి నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి, స్వయంకృషి, పట్టుదలతో హైదరాబాద్‌లోని ఐశ్వర్య కన్స్ట్రక్షన్స్ సంస్థ సీఈఓగా ఎదిగారు. చదువు పూర్తిచేసుకున్న అనంతరం ఉన్నత అవకాశాల కోసం పల్లెను వీడి హైదరాబాద్ వెళ్లిన రామారావు తొలుత ఆటో డ్రైవర్‌గా పనిచేశారు. అనంతరం ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తూ తన నైపుణ్యాలను పెంచుకున్నారు. ఏ పని చేసినా అంకితభావంతో చేస్తూ, ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగారు. కష్టపడే తత్వం, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని ఆయుధాలుగా చేసుకుని అంచెలంచెలుగా ఎదిగిన రామారావు ఐశ్వర్య కన్స్ట్రక్షన్స్‌లో ఉన్నత స్థాయికి చేరుకుని ప్రస్తుతం సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన సంస్థ ద్వారా వందలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

**సొంతూరుపై మమకారం.. గ్రామంలో నూతన గృహం**
ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా పుట్టిన ఊరును, తన మూలాలను మరవకుండా పేరుపల్లి గ్రామంపై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు రామారావు. గ్రామంలో నూతన గృహాన్ని నిర్మించుకుని ఇటీవల గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలను ఆహ్వానించి వారి సమక్షంలో గృహప్రవేశ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రామారావును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ స్థాయి నుంచి స్వయంకృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగిన రామారావు ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సొంత గ్రామానికి, యువతకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# యువకుడిపై దాడి.. ఫోన్‌పే ద్వారా రూ.31 వేలు బదిలీ

**ఆరుగురు నిందితుల అరెస్ట్.. 4 సెల్‌ఫోన్లు, రూ.13 వేల నగదు స్వాధీనం**

**లక్ష్మీదేవి పల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్):**
యువకుడిని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి దాడి చేసి, సెల్‌ఫోన్‌ను బలవంతంగా లాక్కొని ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ చేసుకున్న దోపిడీ కేసును లక్ష్మీదేవిపల్లి పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రూ.13 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధిత యువకుడితో కొంతమంది వ్యక్తులు మాటలతో నమ్మించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. అక్కడ అతడిపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం అతని సెల్‌ఫోన్‌ను బలవంతంగా లాక్కొని, ఫోన్‌లోని ఫోన్‌పే ఖాతాను ఉపయోగించి రూ.31,000లను తమకు బదిలీ చేసుకున్నట్లు దర్యాప్తులో గుర్తించారు.
ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో పాటు ఇతర ఆధారాలను సేకరించి నిందితులను గుర్తించారు. దర్యాప్తులో మొత్తం ఆరుగురు ఈ నేరంలో పాల్గొన్నట్లు నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రూ.13 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



**అపరిచితులను నమ్మొద్దు: ఎస్పీ**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. అపరిచిత వ్యక్తులను నమ్మి వారితో నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, మొబైల్ ఫోన్, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపు ఖాతాలను ఇతరులు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, దాడి చేసినా, డబ్బులు దోచుకున్నా లేదా మోసానికి పాల్పడినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. నేరం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

# తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కారేపల్లిలో పోలీసుల అవగాహన



**కారేపల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్ ):**
మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. కారేపల్లి మండల కేంద్రంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్లు శంకర్, ఓంకార్, శ్రీకాంత్లు వాహనదారులకు మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. మద్యం సేవించిన అనంతరం వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రతి వాహనదారుడిపై ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నియంత్రించేందుకు పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి ప్రతిమల వినియోగం ఎంతో అవసరం

### భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

**భద్రాచలం, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్):**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హైకోర్టు అడ్వకేట్ పి.వి. కృష్ణమాచారి సహకారంతో జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
కార్యక్రమానికి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, అవి నీటిలో సులభంగా కలిసిపోవడం వల్ల కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, అయితే వాటిని నిర్వహించే సమయంలో ప్రకృతి పరిరక్షణ బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు పర్యావరణహిత పద్ధతులను పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. భక్తి భావనకు ఎలాంటి లోటు లేకుండా పర్యావరణానికి హాని కలగకుండా వినాయక చవితిని జరుపుకోవడం ద్వారా “పర్యావరణ పరిరక్షణ -- మనందరి బాధ్యత” అనే సందేశాన్ని సమాజానికి



అందించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలంతా మట్టి గణపతి ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.
కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, కే. అరుణ శ్రీ, పేరాల నాగరాజు, పోకల మోహన్ కృష్ణ, పామరాజు తిరుమలరావు, సున్నం రమేష్, ఎం. సంధ్యారాణి, అలాంటి ప్రవీణ్ కుమార్, రాజేష్, కొత్తపల్లి రాంబాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. న్యాయవాదులు మట్టి గణపతి ప్రతిమలను స్వీకరించారు.

### ఎన్నికలు జరిగే వరకు అన్ని యూనియన్లకు సమాన హోదా కల్పించాలి

# జీఎంకు టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మెమొరాండం



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్) :**
సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘాల రెండేళ్ల కాలపరిమితి పూర్తయినందున, కొత్తగా కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికలు జరిగే వరకు సంస్థలోని అన్ని యూనియన్లను సమానంగా చూడాలని కోరుతూ టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ శనివారం ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ.. సింగరేణిలో కార్మిక సంఘాల ఎన్నికలు 2023 డిసెంబర్ 27న సీక్రెట్ బ్యాలెట్ ద్వారా నిర్వహించారని తెలిపారు. అదే రోజున డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (హైదరాబాద్) కార్యాలయం ద్వారా ఎన్నికల ఫలితాలు, గుర్తింపు పొందిన యూనియన్ హోదాను ప్రకటించారని పేర్కొన్నారు. అయితే యూనియన్ల అంతర్గత అంశాల కారణంగా ఎన్నికైన సంఘాలకు గుర్తింపు, ప్రాతినిధ్య హోదా పత్రాలు 2024 సెప్టెంబర్ 9న అందాయని వివరించారు. ఎన్నికలు నిర్వహించి ఇప్పటికే రెండేళ్లకు పైగా కాలం పూర్తయిందని, గుర్తింపు హోదా పత్రాలు అందుకున్న తేదీని ప్రామాణికంగా తీసుకున్నా రెండేళ్ల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 8తో పూర్తయిందని వారు తెలిపారు. గతంలో సింగరేణిలో ఏడు దఫాలుగా కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించారని, గత ఎన్నికలకు ముందు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ రెండేళ్ల కాలపరిమితితోనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి టీబీజీకేఎస్ తరఫున హైకోర్టులో దాఖలైన పిటిషన్ శనివారం విచారణకు రాగా, తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసినట్లు నాయకులు తెలిపారు. సింగరేణిలో ప్రజాస్వామ్యయుతమైన, పారదర్శకమైన ప్రాతినిధ్య వ్యవస్థ కొనసాగేందుకు వీలైనంత త్వరగా కొత్త కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్నికలు పూర్తయి ఫలితాలు ప్రకటించే వరకు సంస్థలో పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించి, కార్మికులకు సమాన ప్రాతినిధ్య అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, ఇన్‌చార్జి జీకే సంపత్‌కుమార్, ఫిట్ సెక్రటరీ దివ్య, తిరుపతి, నమిళ్ల వెంకటేశ్వర్లు, రాజకుమార్, అన్వర్, రాములు, శ్రావణ్, నాగరాజు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి చలో ఖమ్మం





### ఈ నెల 28న భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్

**కారేపల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్ ):**
రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మం పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను పురస్కరించుకుని ఆదివారం కారేపల్లి మండలంలోని పేరుపల్లి, జమాన్లపల్లి గ్రామాల్లో సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మహాసభలు, 28న నిర్వహించనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు ప్రజలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వై. ప్రకాష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆరోపించారు. రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. రైతులు, గిరిజనులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, చట్టాలకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. వ్యవసాయ రంగంపై కార్పొరేట్ శక్తుల ప్రభావం పెరుగుతోందని, దీనివల్ల రైతాంగం మరింత ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం జాతీయ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాల్లో భాగస్వాములను చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.
ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభతో పాటు 28, 29, 30 తేదీల్లో జరిగే జాతీయ మహాసభల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వై. ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆలెం గురవయ్య, వెంకన్న, చంద్రయ్య, బాటయ్య, రాంబాబు, పెద్ద చంద్రయ్య, లక్ష్మక్క, జోగమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలి

### సింగరేణి మండల ప్రజలకు వినాయక చవితిశు భాకాంక్షలు తెలిపిన భూక్య రంజిత్ కుమార్

**కారేపల్లి, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్ రాములు):**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండల ప్రజలందరికీ సింగరేణి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, గాదేపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణనాథుడి కృపతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, ప్రతి కుటుంబం అభివృద్ధి, ఆనందంతో



ముందుకు సాగాలని కోరుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భూక్య రంజిత్ కుమార్ కోరారు. వినాయకుడి ఆశీస్సులతో సింగరేణి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# భద్రాద్రి జిల్లా జాతీయ లోక్ అదాలత్‌లో 5,774 కేసుల పరిష్కారం




**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్) :** జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మొత్తం 5,774 కేసులు పరిష్కారమయ్యాయి. వివిధ కోర్టుల పరిధిలో సివిల్, క్రిమినల్, బ్యాంకు, పీఎల్‌సీ, ట్రాఫిక్ చలాన్ తదితర కేసులను పరిష్కరించారు. కొత్తగూడెం కోర్టు పరిధిలో మొత్తం 3,384 కేసులు పరిష్కరించారు. ఇందులో సివిల్ కేసులు 32, క్రిమినల్ కేసులు 2,391 ఉన్నాయి. బ్యాంకు కేసులు 193, టెలిఫోన్ కేసులు 9, సైబర్ క్రైమ్ కేసులు 57, ట్రాఫిక్ చలాన్ కేసులు 702 పరిష్కారమయ్యాయి. అలాగే 8 మోటార్ వాహన ప్రమాద కేసుల్లో రూ.37.50 లక్షలకు పరిష్కారం కుదిరింది. ఇల్లందులో మొత్తం 602 కేసులు పరిష్కరించారు. ఇందులో సివిల్ కేసులు 11, క్రిమినల్ కేసులు 347, బ్యాంకు మరియు ప్రామిసరీ నోట్ కేసులు 169, ట్రాఫిక్ చలాన్ కేసులు 75 ఉన్నాయి. భద్రాచలంలో మొత్తం 1,121 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో క్రిమినల్ కేసులు 1,057, బ్యాంకు, పీఎల్‌సీ కేసులు 27, ట్రాఫిక్ చలాన్ కేసులు 37 ఉన్నాయి. మణుగూరు కోర్టు పరిధిలో మొత్తం 422 కేసులు పరిష్కరించారు. ఇందులో క్రిమినల్ కేసులు 338, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 32, ట్రాఫిక్ చలాన్ కేసులు 52 ఉన్నాయి. దమ్మపేటలో మొత్తం 245 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో క్రిమినల్ కేసులు 168, సివిల్ కేసులు 2, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 38, ట్రాఫిక్ చలాన్ కేసులు 37 ఉన్నాయి. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివిధ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడంతో కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కేసుల పరిష్కారానికి మార్గం సుగమమైంది.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం సిహెచ్. వెంకటరమణ**
**ఉద్యోగులకు మట్టి విగ్రహాలు పంపిణీ**




**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జీఎం సిహెచ్. వెంకటరమణ హాజరై ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం వెంకటరమణ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అన్నారు. పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉద్యోగులకు ఈ విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులందరూ మట్టి విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఎస్ఓ టు జీఎం ఎం. గోవిందరావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జీఎం కార్యాలయ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇతర సభ్యులు.

# కోదాడ మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన





**కోదాడ, సెప్టెంబర్ 13(భద్రాద్రి న్యూస్):** నెల 19న కోదాడలోని సీసీ రెడ్డి విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా ఉన్నతాధికారులు ఆదివారం పరిశీలించారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జాబ్‌మేళా నిర్వహించే ప్రాంగణం, వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలు, భోజన వసతి ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలనలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నర్సింహ, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సైలు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంఆర్ఓ కిరణ్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సైదులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు

**– మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎస్ మధుసూదన్ రావు (చిన్ని)**



**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్) :** ఈమధ్య హమారా ప్రసాద్ అనే వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. హమారా ప్రసాద్ కు హెచ్చరిక చేస్తున్నాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద అవాకులు చవాకులు మాట్లాడితే సహించేది లేదు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత వర్గాలకు దేవుడు. ఈ దేశ ప్రజలకు పెన్నిధి. ఆయన రాసిన రాజ్యాంగం దేశ ప్రజల అభివృద్ధికి, దళిత వర్గాల, అనగారిన వర్గాల సంక్షేమానికి, ప్రగతికి మూలం. ప్రపంచ దేశాలు కొనియాడే నాయకుడు భారతరత్న శ్రీ అంబేద్కర్. అటువంటి నాయకుడిని, నీవు కల్పిత నాయకుడని, ఆయన రాసిన రాజ్యాంగం కల్పితం అని వక్రీకరించడం క్షమించరానిది. నీ వెనుక ఎవరో ఉండి ఈ నాటకం ఆడిస్తున్నారు. నీకు, వారికి మేము హెచ్చరిక చే స్తున్నాం, నీవు క్షమాపణ కోరాలని లేదంటే రాష్ట్ర,దేశ ప్రజలందరూ నిన్ను, నీ వెనుక ఉన్న వారిని చీకొట్టడం జరుగుతుందని, మీ మీద పోలీస్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలియజేస్తుంది. 2026 సెప్టెంబర్ 18 వ తారీఖున కల్పిత రాజ్యాంగం అని పేరుతో పుస్తకం విడుదల చేసి అంబేద్కర్ పేరు ప్రఖ్యాతలను దెబ్బతీసే విధంగా మీరు ప్రయత్నం చేయడం దేశ ప్రజలు గమనిస్తున్నారు, నిన్ను క్షమించరు, మేము ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు విన్నవించుకునేది ఏమిటంటే ఈ హమారా ప్రసాద్ అనే వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ప్రతిష్ట దెబ్బతిసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆయన వెనుక ఎవరున్నారో తెలుసుకొని వారి యొక్క కుట్రను బగ్నం చేయవలసిన అవసరం పోలీసులకు ఉందని .పోలీసులు హమారా ప్రసాద్ మీద కేసులు పెట్టి జైలుకు పంపవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి మనవి చేస్తూ, ఈనెల సెప్టెంబర్ 18 వ తారీఖున ఏదైతే కల్పిత రాజ్యాంగం అనే పుస్తకాన్ని విడుదల చేసి అంబేద్కర్ గారి యొక్క పరువు ప్రతిష్టలను దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తున్నారో ఆ పుస్తకం విడుదల కాకుండా చూడవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద, ఈ రాష్ట్ర పోలీసుల మీద ఉందని మనవి చేస్తూ, హమారా ప్రసాదని అరెస్టు చేయాలని ముకుమ్మడిగా దళిత వర్గాలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో హమారా ప్రసాద్ ద్వారా గాని, ఇంకెవరి వల్ల గాని ఈ విధమైనటువంటి ప్రకటనలు వచ్చినా, అంబేద్కర్ గారి యొక్క పరువు, ప్రతిష్టలు దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రయత్నించినా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని, దళితుల మనోభావాలను ఈ దేశ ప్రజల యొక్క మనోభావాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది, రాజ్యాంగాన్ని గౌరవించవలసినటువంటి అవసరం ఈ దేశ ప్రజల మీద నాయకులు మీద పోలీసుల మీద ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాం. మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎస్ మధుసూదన్ రావు (చిన్ని) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా కార్యదర్శి ధారా లక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షులు గాదె రాజేందర్, జిల్లా కార్యదర్శి పోచంపల్లి సురేష్, జిల్లా నాయకులు సబ్బారపు నాగేందర్,కె. దేవస్వామి, స్. నరేష్ యితర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజించాలి

**గణేష్ నిమర్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు యెర్రా కామేష్**




**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని గణేష్ నిమర్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని యెర్రా కామేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తులందరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించినట్టు అవుతుందని సహజ మట్టితో రూపొందించిన విగ్రహాలను నవరాత్రులలో పూజించి అనంతరం జల వనరులలో నిమర్జనం చేయడం ద్వారా జల వనరులకు ఎలాంటి ముప్పు వాటిల్లదని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలతో జల కాలుష్యం, వాయు కాలుష్యం హాని కలిగిస్తుందని, రసాయన పదార్థాలతో తయారు చేసే విగ్రహాలను పూజించడం ద్వారా ఏర్పడే దుష్ప్రభావాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు పలివేల.సాంబశివరావు, పశు మర్తి, అనంతం, దారా.ధీరజ్, వేముశెట్టి .శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 13 (భద్రాద్రి న్యూస్):–** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ,మట్టి గణేష్ విగ్రహాలను వినియోగిద్దాం...పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకుందామన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.